


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 2-11-2026 | సంపుటి - 31 | సంచిక - 159 | రూ : 4 | పేజీలు: 8



మోదీ గద్దె దిగక తప్పదు

- మన నినాదాలకు అమిత్‌షా గుండెలదరాలి
- రాంలీలా మైదానం సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లాలి
- ర్యాలీకి ముందు కార్యకర్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

దిల్లీ: రాంలీలా మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటున్న దీక్షతో నరేంద్రమోదీ గద్దె కూలక తప్పదు. ఆయన గుజరాత్‌కు వెళ్లక తప్పదు' అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'మన రాష్ట్రం నుంచి 15 వేల మందిని దిల్లీకి తీసుకురావాలని.. తెలంగాణ బలాన్ని, గళాన్ని ఇక్కడ వినిపించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రయత్నించారు. రైల్వేశాఖ ఆఖరి నిమిషం వరకు రైళ్లు ఇస్తామని చెప్పి.. మాట తప్పింది. రైళ్లను ఆపగలిగారు కానీ.. తెలంగాణ నుంచి వచ్చి దిల్లీలో కదం తొక్కిన వేల మందిని ఆపగలిగారా? ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌లు మన సంకల్పాన్ని అడ్డుకోగలిగారా? తెలంగాణ బలం, గళం ముందు వారు తలవంచక తప్పలేదు. నరేంద్రమోదీ.. మీ ఐటీ, ఇంటెలిజెన్స్ బిల్డింగ్‌ల నుంచి ఒక వీడియో తీయండి.. ఆనాడు రావణుడిని సంహరించే సమయంలో రాముడికి తోడుగా తరువాయి 2లో

మోదీ పత్తి కొనరు..

రేవంత్ సోయా కొనరు

- రైతులను మోసం చేసిన భాజపా, కాంగ్రెస్
- ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ధ్వజం
- కేసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లని వ్యాఖ్య
- ఏడాది ఓపిక పడితే భారాస ప్రభుత్వం వస్తుందని భరోసా



ఆదిలాబాద్: రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయించటంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వరి ధాన్యం, సోయా పంటలను ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించటంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యం చెందారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ధ్వజమెత్తారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షల చొప్పున జమ చేస్తామని మోదీ, తరువాయి 2లో



స్థిరాస్తికి హైదరాబాద్ చిరునామా


- ల్యాండ్ మాఫియా లేని నగరంగా తీర్చిదిద్దాలి
- నరెడ్కో ప్రాపర్టీ షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో

దూసుకొస్తున్న 'మురసు'..

ఒంగోలు వద్దే తీరం దాటే ఛాన్స్!

- బంగాళాఖాతంలో బలపడిన 'మురసు' తుపాను
- తీవ్ర తుపానుగా మారి ఏపీ తీరం వైపు వేగంగా పయనం
- నవంబర్ 2న అర్ధరాత్రి నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటే అవకాశం
- కోస్తాంధ్ర, తెలంగాణ, రాయల సీమలో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక



2లో



పట్టభద్రుల ఓటరు నమోదుకు..

ఐదు రోజులే గడువు

- రెండు నియోజకవర్గాల్లో వచ్చిన ఫారం-18 దరఖాస్తులు 9.04 లక్షలు

హైదరాబాద్: మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్, వరంగల్‌ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదుకు మరో ఐదు రోజులు గడువు మాత్రమే ఉంది. ఈ నెల 6వ తేదీ వరకు ఫారం 18 దరఖాస్తులు ఇవ్వడానికి అవకాశం ఉంది. ఆదివారం వరకు రెండు నియోజకవర్గాల్లో ఓటరు నమోదు కోసం తరువాయి 2లో

వాయుసేనకు ఇవి తప్పనిసరి

ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- కొత్త వాయుసేన అధిపతిగా అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు
- LCA మార్క్-1A, స్టెల్త్ ఫైటర్ AMCA అత్యంత ప్రాధాన్యతని ప్రకటన
- స్క్వాడ్రన్ల కొరతను అధిగమించేందుకు స్వదేశీ విమానాలపైనే దృష్టి
- వాయుసేన కోసం 'VAYU' పేరుతో కొత్త విజన్‌ను ఆవిష్కరించిన చీఫ్



2లో

దాడికి దిగితే ఎక్కడైనా కొడతాం

మొజ్తబా ఖమేనీ వార్నింగ్



- అమెరికా, ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ స్పందన
- భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామన్న సుప్రీం లీడర్ ఖొమైనీ
- సర్వసన్నద్ధంగా ఉండాలని సైనిక దళాలకు ఆదేశాలు
- ఒకవైపు దౌత్య చర్చలు, మరోవైపు యుద్ధ హెచ్చరికలతో ఉద్రిక్తత
- ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయగలమన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

2లో

గువహటి చరిత్ర

అందుబాటులోకి ప్రోటాన్ క్యాన్సర్ కేర్

- రూ.600 కోట్లతో నిర్మాణానికి బెల్జియం సంస్థతో అసోం ప్రభుత్వ ఒప్పందం
- ఈశాన్య రాష్ట్రాల క్యాన్సర్ రోగులకు అందుబాటులోకి అత్యాధునిక వైద్యం
- మూడేళ్లలో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యం



క్యాన్సర్ చికిత్స రంగంలో ఈశాన్య భారత దేశం ఒక చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ రంగ ప్రోటాన్ బీమ్ థెరపీ కేంద్రాన్ని గువహటిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం, బెల్జియంకు చెందిన అయాన్ బీమ్ అప్లికేషన్స్ (IBA) సంస్థతో రూ.600 కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. గౌహతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (GMCH) ప్రాంగణంలో ఈ అత్యాధునిక కేంద్రాన్ని రాబోయే మూడేళ్లలో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


తరువాయి 2లో

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ఇరాన్‌లో ఇంకా ఒకటి, రెండు లక్ష్యాలు మిగిలి ఉన్నాయన్న ట్రంప్
- వాటిని 10 నిమిషాల్లోనే పూర్తి చేస్తామని వ్యాఖ్య
- ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్
- భౌగోళిక పరిమితులు లేని ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత దాడులు జరగొచ్చన్న అంచనాలు

2లో



దూసుకొస్తున్న 'మురసు'.. ఒంగోలు వద్దే తీరం దాటే ఛాన్స్!

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను వేగంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ప్రస్తుతం నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను, రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. నవంబర్ 2వ తేదీ రాత్రి సమయంలో దక్షిణ కోస్తాంధ్రలోని నెల్లూరు, నర్సాపురం మధ్య, ఒంగోలుకు సమీపంలో ఇది తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని తెలిపింది. భారత వాతావరణ శాఖ ఆదివారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, 'మురసు' తుపాను గత ఆరు గంటల్లో గంటకు 25 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనించింది. ప్రస్తుతం ఇది చెన్నైకి ఆగ్నేయంగా 420 కిలోమీటర్లు, నెల్లూరుకు ఆగ్నేయంగా 490 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 500 కిలోమీటర్లు, కావలికి తూర్పు ఆగ్నేయంగా 510 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం రాత్రి నాటికి ఇది మరింత బలపడి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2న సాయంత్రం లేదా రాత్రి వేళకు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని సమీపిస్తుంది.

తీర ప్రాంత జిల్లాలపై తీవ్ర ప్రభావం

తుపాను తీరం దాటే సమయంలో దాని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సముద్రపు అలలు సాధారణం కంటే 1 నుంచి 1.5 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడే అవకాశం (స్టార్మ్ సర్జ్) ఉందని, దీనివల్ల తీర ప్రాంతాలు జలమయం కావచ్చని అప్రమత్తం చేసింది. ఈ నాలుగు జిల్లాల్లో సముద్రపు పోటు ప్రభావం గరిష్ఠంగా ఉంటుందని ప్రత్యేకంగా పేర్కొంది. తుపాను ప్రభావంతో కోస్తాంధ్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

తుపాను గమనం, బలహీనత

నవంబర్ 2న రాత్రి తీరం దాటిన తర్వాత 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడుతుంది. భూభాగంపైకి ప్రవేశించాక, నవంబర్ 3వ తేదీ ఉదయానికి తీవ్ర తుపాను నుంచి సాధారణ తుపానుగా మారుతుంది. ఆ తర్వాత మరింత బలహీనపడి వాయుగుండంగా, ఆపై అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇన్ శాట్ 3డీఎస్ ఉపగ్రహ చిత్రాల ప్రకారం, తుపాను కేంద్రం వద్ద దట్టమైన మేఘాలు కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది దాని తీవ్రతకు నిదర్శనమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంత జిల్లాల అధికారులను సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

*** 'మురసు' తుపాను ప్రభావంతో ఏపీతో పాటు పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షా లు**

కోస్తాంధ్ర: నవంబర్ 1న అక్కడక్కడా భారీ వర్షాలు, నవంబర్ 2, 3 తేదీల్లో చాలా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, కొన్నిచోట్ల కుండపోత (అత్యంత భారీ) వర్షాలు పడతాయి. నవంబర్ 4న కూడా అక్కడక్కడా భారీ వర్షాలు కొనసాగుతాయి. రాయలసీమ: నవంబర్ 2, 3 తేదీల్లో చాలా చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ: నవంబర్ 2 నుంచి 4 వరకు చాలా ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, నవంబర్ 3న కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడు, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్: ఈ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా నవంబర్ 2 నుంచి 4 మధ్య భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి.

గాలులు, సముద్రపు అలల ఉద్ధృతి

తుపాను తీరానికి సమీపిస్తున్న కొద్దీ గాలుల తీవ్రత, సముద్రపు అలల ఉద్ధృతి గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర తీరం వెంబడి నవంబర్ 1 సాయంత్రం నుంచి గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో గాలులు ప్రారంభమై, నవంబర్ 2 అర్ధరాత్రి నాటికి గంటకు 100120 కిలోమీటర్ల స్థాయికి చేరుకుంటాయి. సముద్రం అత్యంత కల్లోలంగా, అలలు 9 నుంచి 14 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడే ప్రమాదం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో సముద్రపు అలల ఉప్పెన (స్టార్మ్ సర్జ్) కారణంగా తీరప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు సుమారు 1 మీటరు మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, ప్రకాశం జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.

అధికారుల హెచ్చరికలు, సూచనలు

తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పూరిళ్లు, కచ్చా ఇళ్లకు తీవ్ర నష్టం, విద్యుత్, కమ్యూనికేషన్ స్తంభాలు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, రహదారులు, రైల్వే ట్రాక్‌లు దెబ్బతినడం వంటివి జరగవచ్చని అంచనా వేసింది. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు, వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

*** ఈ నేపథ్యంలో అధికారులు పలు సూచనలు జారీ చేశారు:**

మత్స్యకారులు నవంబర్ 4 వరకు బంగాళాఖాతంలో వేటకు వెళ్లడం పూర్తిగా నిలిపివేయాలి. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెవాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. తుపాను సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలి. బలహీనమైన కట్టడాలలో ఆశ్రయం పొందవద్దు. రైలు, రోడ్డు ప్రయాణాలను అవసరమైతే తప్ప వాయిదా వేసుకోవాలి. అధికారులు జారీ చేసే ట్రాఫిక్ సూచనలను తప్పనిసరిగా పాటించాలి. షిప్పింగ్, పోర్ట్ కార్యకలాపాలను నిలిపివేయాలని, ఆఫ్‌షోర్ ఆపరేషన్లను తాత్కాలికంగా ఆపాలని సూచించారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు..
ఐదు రోజులే గడువు

హైదరాబాద్: మహబూబ్‌నగర్‌రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్‌ఖమ్మంనల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదుకు మరో ఐదు రోజులు గడువు మాత్రమే ఉంది. ఈ నెల 6వ తేదీ వరకు ఫారం 18 దరఖాస్తులు ఇవ్వడానికి అవకాశం ఉంది. ఆదివారం వరకు రెండు నియోజకవర్గాల్లో ఓటరు నమోదు కోసం మొత్తం 9.04 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మహబూబ్‌నగర్ రంగారెడ్డిహైదరాబాద్ పరిధిలో 4.11 లక్షల మంది ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోగా 68,657 మందిని తుది జాబితాకు అర్హులుగా గుర్తించారు. 1,672 పత్రాలను తిరస్కరించారు. మిగిలిన 3,40,788 మంది పత్రాలపై విచారణ సాగుతోంది. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గం పరిధిలో 4.93 లక్షల దరఖాస్తులు రాగా.. 1,39,082 పత్రాలను ఆమోదించారు. మరో 7,526 దరఖాస్తులను తిరస్కరించగా, 3,47,022 పత్రాలు విచారణ దశలో ఉన్నాయి.

ఇళ్లకు వెళ్లని బీఎల్‌వోలు

రెండు నియోజకవర్గాల పరిధిలో పట్టభద్రుల ఓటరు నమోదు శాతం పెంచడంతో పాటు దరఖాస్తుల సత్వర విచారణపై ఎన్నికల అధికారులు దృష్టి సారించారు. అక్కడి ఈఆర్వో, ఏఈఆర్వో, డిజిగ్నేటెడ్ అధికారులతో సమావేశమవుతున్నారు. కొన్ని జిల్లాల పరిధిలో పట్టభద్రుల ఓటరు నమోదుకు మంచి స్పందన వస్తుండగా, మరికొన్ని చోట్ల అంతంతమాత్రంగా ఉంది. మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)పై విచారణ దశ కొనసాగుతుండడంతో ఎమ్మెల్సీ ఓటరు పత్రాలపై బీఎల్‌వోలు దృష్టి సారించడం లేదు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పలుచోట్ల అధికారులు చెబుతున్నారు.

మోదీ పత్తి కొనరు.. రేవంత్ సోయా కొనరు

ఆదిలాబాద్: రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయించటంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వరి ధాన్యం, సోయా పంటలను ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించటంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యం చెందారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ధ్వజమెత్తారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షల చొప్పున జమ చేస్తామని మోదీ, రైతులకు రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తానంటూ రేవంత్‌రెడ్డి ప్రజలను నిలువునా దగా చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరిట ప్రగల్భాలు పలికిన మోదీ కార్పొరేట్ శక్తులకు, రైతు డిక్లరేషన్ అంటూ గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి వారానికోసారి దిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు ఈఎంఐలు చెల్లించటానికి ప్రాధాన్యమిస్తున్నారే తప్పితే ప్రజల బాగోగులు పట్టించుకోవటం లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ఆదిలాబాద్ డైట్ మైదానంలో ఆదివారం రాత్రి మాజీ మంత్రి జోగు రామన్న అధ్యక్షతన నిర్వహించిన భారాస రైతు గర్జన సభలో పాల్గొన్న కేటీఆర్ భాజపా, కాంగ్రెస్‌లపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ''కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు. పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ అన్నపూర్ణగా ఎదిగింది. రైతులు పండించిన పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు రాలేదు. విద్యుత్తు సమస్య తలెత్తలేదు. రైతుబంధు, రైతు బీమా చక్కగా అమలయ్యాయి. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిర్మించిన ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖకోర్ట బ్యారేజీల కల సాకారమయ్యాయి. గుండెనిండా తెలంగాణ అస్తిత్వంతో కేసీఆర్ 70 లక్షల మంది ఖాతాల్లో రూ. 73 వేల కోట్ల రైతుబంధు సొమ్ము వేశారు. సింగరేణిని లాభాల్లో నడిపారు. కానీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట 34 హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఎల్‌నినో సాకు చూపి వ్యవసాయం చేయాలంటే రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంటున్నారు. సింగరేణిలో 70 మిలియన్ టన్నుల బొగ్గు కుంభకోణం చేసి సంస్థను దివాలా తీయించారు. కరెంటు ఇవ్వటం లేదు. కాళేశ్వరం నీటిని తోడి పోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు లేఖ రాస్తే.. వారిని చర్లపల్లి జైల్లో పెట్టాలంటూ దూషించారు. లేని ఎల్‌నినోను తెరపైకి తెచ్చి రేవంత్‌రెడ్డి బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నుంచి లక్ష క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు 730 కి.మీ. దూరంలో ఉన్న కుప్పం ప్రాంతానికి గోదావరి నీళ్లు తరలించుకుపోతే, రేవంత్‌రెడ్డి తన సొంత జిల్లా పాలమూరుకు నీళ్లు ఇప్పించుకోలేకపోయారు.

వాయుసేనకు ఇవి తప్పనిసరి: ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

భారత వాయుసేన (IAF) యుద్ధ సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో భాగంగా, దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ మార్క్ 1A, ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (AMCA)లకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వాయుసేన నూతన అధిపతి, ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ స్పష్టం చేశారు. అక్టోబర్ 31న వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, నవంబర్ 1న న్యూఢిల్లీలో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. వాయుసేనలో తగ్గిపోతున్న ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్యను తిరిగి బలోపేతం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని దీక్షిత్ తెలిపారు. మంజూరైన 42 స్క్వాడ్రన్లకు గాను, ప్రస్తుతం 30 కన్నా తక్కువ స్క్వాడ్రన్లే ఉన్నాయని గుర్తుచేశారు. "మేము భారతీయ ఆయుధాలు, భారతీయ పరిజ్ఞానం అండతోనే యుద్ధం చేస్తాం. మా కార్యాచరణ అవసరాలకు తగిన సంఖ్యలో వాటిని సమకూర్చుకుంటాం. పోరాడి గెలవడం మా బాధ్యత. అంతకంటే ముఖ్యంగా, విశ్వసనీయమైన వైమానిక శక్తితో యుద్ధాన్ని నివారించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన దార్శనికతను 'VAYU' (వాయు) అనే పేరుతో ఆయన వివరించారు. ఇందులో V (విజిలెన్స్ అప్రమత్తత), A (ఆత్మనిర్భరతస్వయం సమృద్ధి), Y (యుక్తిసృజనాత్మకత), U (యూనిటీఆర్మీ, నేవీలతో సమన్వయం) ఉన్నాయని తెలిపారు.

వివిధ ప్రాజెక్టుల పురోగతి

LCA మార్క్ 1A: వాయుసేన తక్షణ ప్రాధాన్యత ఇదే. పదవీ విరమణ చేసిన మిగ్21ల స్థానంలోకి రానున్న ఈ విమానాలు, కొన్ని జాప్యాల తర్వాత 2026 చివరి నాటికి సేవల్లోకి చేరనున్నాయి. సుమారు రూ.1.1 లక్షల కోట్ల విలువైన రెండు ఒప్పందాల కింద HAL నుంచి 180 విమానాలను IAF ఆర్డర్ చేసింది. LCA మార్క్ 2: ఈ విమాన భాగాల డింపు పూర్తయింది. మార్చి 2027లో తొలి గ్రౌండ్ రన్, ఆ తర్వాత అదే ఏడాది తొలి ప్రయోగాత్మక ప్రదర్శన లక్ష్యంగా పెట్టుకున్నారు. మిరాజ్ 2000, మిగ్ 29, జాగ్వార్ విమానాల స్థానాన్ని ఇది భర్తీ చేస్తుంది. AMCA: చైనా వద్దజే20, జే35 స్టెల్త్ ఫైటర్లు ఉన్న నేపథ్యంలో, ఈ ఐదో తరం స్టెల్త్ ఫైటర్ ప్రాజెక్టును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని దీక్షిత్ నొక్కి చెప్పారు.

స్థిరాస్తికి హైదరాబాద్ చిరునామా

మాదాపూర్ : దేశంలో మోదీ నాయకత్వానికి ఎలాంటి గుర్తింపు ఉందో, దేశ స్థిరాస్తి(రియల్ ఎస్టేట్) రంగంలో హైదరాబాద్‌కు అదేస్థాయి గుర్తింపు ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రాపర్టీ షో ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'హైదరాబాద్‌ను ల్యాండ్ మాఫియా, భూకబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి కోసం స్థలాలు తీసుకొని అనంతరం కోర్టు లిటిగేషన్ల కారణంగా బిల్డర్లు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం, న్యాయస్థానాలు, నరెడ్కో సమన్వయంతో పరిష్కరించాలి. రియల్ ఎస్టేట్ రంగం ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించాలి. ఆయా ప్రాంతాల్లో చిన్న రియల్ ఎస్టేట్ సంస్థలను ప్రోత్సహించి కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచే బాధ్యతను నరెడ్కో తీసుకోవాలి. రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మందికి సేవలు అందించే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అన్నివిధాలా సహకారం అందజేస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రియల్ ఎస్టేట్ విస్తరణకు మహర్దశ పడుతుంది. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల రంగానికి పెద్దపీట వేస్తోంది. హైదరాబాద్ అనుసంధానతను పెంచేందుకు మూడు ప్రధాన బుల్లెట్ రైలు కారిడార్ల ప్రాథమిక పనులు సాగుతున్నాయి. వీటితో పాటు మెట్రో రెండో విడత పనులకు కేంద్రం పూర్తి సానుకూలంగా ఉంది' అని తెలిపారు. అనంతరం ప్రాపర్టీ షోలో ఉత్తమ స్టాల్స్ ఏర్పాటు చేసిన పలు సంస్థలకు కిషన్‌రెడ్డి అవార్డులు అందజేశారు. నరెడ్కో నెక్ట్స్ జెన్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, తెలంగాణ అధ్యక్షుడు కె.శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్. వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు కాళీప్రసాద్ దామెర, కె.గోపాలకృష్ణ, సభ్యులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గువహటి చరిత్ర
అందుబాటులోకి ప్రోటాన్ క్యాన్సర్ కేర్

క్యాన్సర్ చికిత్స రంగంలో ఈశాన్య భారతదేశం ఒక చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ రంగ ప్రోటాన్ బీమ్ థెరపీ కేంద్రాన్ని గువహటిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం, బెల్జియంకు చెందిన అయాన్ బీమ్ అప్లికేషన్స్ (IBA) సంస్థతో రూ.600 కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. గౌహతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (GMCH) ప్రాంగణంలో ఈ అత్యాధునిక కేంద్రాన్ని రాబోయే మూడేళ్లలో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. శనివారం గువహటిలోని లోక్ సేవా భవన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ప్రాజెక్టు వల్ల అసోంతో పాటు పొరుగున ఉన్న ఈశాన్య రాష్ట్రాల్లోని క్యాన్సర్ రోగులకు అత్యాధునిక, కచ్చితమైన రేడియేషన్ చికిత్స అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ చికిత్సకు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చవుతోంది. ఈ పరిస్థితిని మార్చాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ప్రోటాన్ థెరపీ అనేది ఒక అధునాతన రేడియేషన్ చికిత్స. ఇది సాధారణ ఎక్స్‌రేలకు బదులుగా ప్రోటాన్ కణాలను ఉపయోగించి, చుట్టూ ఉన్న ఆరోగ్యకరమైన కణజాలానికి హాని కలగకుండా నేరుగా క్యాన్సర్ కణితులపై దాడి చేస్తుంది. ముఖ్యంగా మెదడు, వెన్నెముక వంటి సున్నితమైన అవయవాల దగ్గర ఉన్న కణితులకు, చిన్న పిల్లలలో వచ్చే కొన్ని రకాల క్యాన్సర్లకు ఈ చికిత్స ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.600 కోట్లు ఖర్చవుతుందని అంచనా కాగా, ఇందులో ప్రపంచ బ్యాంకు నుంచి రూ.315 కోట్లు, అసోం ప్రభుత్వం నుంచి రూ.285 కోట్లు సమకూరుస్తారు. ఒప్పందంలో భాగంగా IBA సంస్థ వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 17 క్యాన్సర్ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో 12 ఇప్పటికే పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అసోం ప్రాంతీయంగా క్యాన్సర్ చికిత్సకు ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది.

ఇరాన్‌లో మరిన్ని లక్ష్యాలున్నాయ్: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్‌లో ఇంకా ఒకటి రెండు లక్ష్యాలను ఛేదించాల్సి ఉందని, ఆ పనిని కేవలం 10 నిమిషాల్లోనే పూర్తి చేయగలమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుందుడుకు చర్యకైనా తక్షణమే, భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామని హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. "మేము వారి అణు సామర్థ్యాన్ని దెబ్బతీశాం. ఇంకా ఒకటి లేదా రెండు సైట్లను చూసుకోవాలి. పికాక్స్ మౌంటెయిన్ అనే ప్రాంతం ఉంది, దాన్ని చాలా వేగంగా పూర్తి చేయవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ వారంలోనే దాడి ఉంటుందా? అని ఓ విలేకరి అడగ్గా.. "అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారు? ఒకవేళ నేను దాడి చేస్తే మీకు చెబుతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చలు బాగానే సాగుతున్నా, వారు నమ్మదగిన వారు కాదని అన్నారు. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ తన సైనిక కమాండర్లతో సమావేశమయ్యారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇది ఆయన సైనిక అధికారులతో జరిపిన మొదటి అధికారిక సమావేశం.

దాడికి దిగితే ఎక్కడైనా కొడతాం
మొజ్తబా ఖమేనీ వార్నింగ్

అంతర్జాతీయ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. తమ దేశంపై అమెరికా లేదా ఇజ్రాయెల్ మళ్లీ దాడికి పాల్పడితే, ఎలాంటి భౌగోళిక పరిమితులు లేకుండా తక్షణమే, శక్తిమంతంగా బదులిస్తామని స్పష్టం చేసింది. ప్రపంచంలో ఎక్కడైనా దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు సర్వసన్నద్ధంగా ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ దేశ సాయుధ దళాలను ఆదేశించారు. ప్రస్తుత వివాదం మొదలైన తర్వాత తొలిసారిగా దేశంలోని ముగ్గురు ఉన్నత సైనిక కమాండర్లతో మొజ్తబా ఖమేనీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. "శత్రువులు మళ్లీ సైనిక లేదా ఉగ్రవాద దాడులకు దిగితే, ఆ ఘర్షణలు ఎప్పుడు, ఎలాంటి పరిస్థితుల్లో ముగుస్తాయో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సైన్యం, ఇరాన్ ప్రజలే నిర్ణయిస్తారు" అని మొజ్తబా స్పష్టం చేసినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది.

పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

*** కీతవారిగూడెం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త ఆశలు నింపుతోంది. ఈ పథకంలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎంపికైన లబ్ధిదారులు తమ నూతన గృహ నిర్మాణాలకు ముగ్గులు పోసి ఘనంగా శ్రీకారం చుట్టారు.తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అందుబాటులోకి రావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు సొంత ఇల్లు అనేది కలగా మిగిలిన పేద కుటుంబాలకు నేడు ఇందిరమ్మ ఇళ్ల పథకం కొత్త జీవితంపై ఆశలు కల్పిస్తోంది. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఈ పథకం నిదర్శనంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాందుమియా , గ్రామ వార్డు సభ్యులు బండారు సైదులు , ఎస్.కె. సఫియా మీరా బండారు అంజయ్య తదితరులు పాల్గొని



లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి, గ్రామ పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ చార్జీల పెంపుపై పునరాలోచించాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:కష్టాల్లో ఉన్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం తగదని, పెంపుపై పునరాలోచించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కరోనా కాలం నుండి ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యాయని, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ఎల్ నినో ఫలితంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి ప్రజలు కరువు కోరల్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో విద్యుత్ చార్జీల పెంపు సామాన్య ప్రజలు, రైతులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆశనిపాతమని పేర్కొన్నారు. నవంబర్ నుండి యూనిట్ కు 30 నుండి 50 పైసలు వసూలు చేస్తున్నారని, ట్రూఅప్ చార్జీల రూపంలో రూ. 7,635 కోట్లు డిస్కంలు వసూలు చేస్తాయని తెలిపారు. టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో 2029 మార్చి వరకు, టీజీఎన్పీడీసీఎల్ పరిధిలో 2028 డిసెంబర్ వరకు ఈ అదనపు చార్జీల వడ్డన ఉంటుందన్నారు.ఇప్పటికే కరువు పరిస్థితులకు తోడు, మిల్లర్ల దోపిడీతో బియ్యం ధరలు సెంచరీకి చేరాయని, నిత్యావసర ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని అన్నారు. ప్రజా పాలనకు జై కొట్టిన ప్రజలపై చార్జీల భారం మోపడం సరికాదని, ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

సేవా కార్యక్రమాలతోనే సమాజానికి మేలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం అవసరమని మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు ఇందిరా కాలనీ స్కూల్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లీగల్ అడ్వైజర్ గా హాజరైన చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ, వైద్యం చేయించుకోలేని పేదలు,వృద్ధుల కోసం ఈ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు.పట్టణంలో మరిన్ని క్యాంపులు నిర్వహించాలని, తమ సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సల్వాది దిలీప్,పద్మం ప్రవీణ్, వైద్యులు,నిర్వహకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా ఆదివారం మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా మాంగల్య ధారణతో కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, భక్తులు సోమ సుమన్, ఓరుగంటి చంద్రశేఖర్, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిరం మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

నవోదయ హాల్‌టికెట్లు విడుదల.. వెంటనే డౌన్‌లోడ్ చేసుకోండి

జనగామ, ప్రజాస్ఫూర్తి : 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లు విడుదల య్యాయని మామ్నూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి. రమేష్ తెలిపారు. 28న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు వెంటనే [నవోదయ అధికారిక వెబ్‌సైట్](https://cbseitms.rcil.gov.in/nvs/?utm_source=chatgpt.com) ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని,వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని మోహినికుంటకు చెందిన పయ్యావుల రాజమల్లు (48) శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి తెలిపారు. రాజమల్లు మద్యానికి బానిసై అప్పులు చేసి అప్పులు ఎలా తీర్చాలో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని దూలంకు చీరతో ఉరివేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు మృతుని భార్య పయ్యావుల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన కోటగిరి శ్రీకాంత్ (38) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడని ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి తెలిపారు. ఈ నెల 30న పొలం వద్ద గేదెలకు నీళ్లు పెట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని పేర్కొన్నారు. దీంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతుకగా ఈ నెల 31న పొలం వద్ద గల బావిలో మృతదేహమై కనిపించాడని తెలిపారు. గేదెలకు నీళ్లు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయాడని, దీంతో మృతుని భార్య పుల్లూరి శిరిష వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు..

హైవే ఫ్లైఓవర్ నిర్మాణ పనులతో ట్రాఫిక్ సమస్యలు

*** ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలి**

*** మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ జాతీయ రహదారిపై కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా చౌటుప్పల్ పట్టణంలో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, అత్యవసర పనులపై ప్రయాణించే వారు ట్రాఫిక్ సమస్యతో సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా చౌటుప్పల్‌లోని తంగడపల్లి వద్ద యూటర్న్ తీసుకోవాల్సిన వాహనదారులు, ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా లింగోజిగూడెం వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని మినహాయించి, పనులు జరగని రహదారి ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా చిన్నపాటి ప్రత్యామ్నాయ రహదారులను తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయమై సీఐ, డీఎస్పీలతో కూడా మాట్లాడి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సమన్వయ చర్యలు తీసుకోవాలని కోరారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు అయ్యే వరకు మీతోనే, ఉద్యమానికి సంపూర్ణ మద్దతు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ : సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలకు 29 వ రోజు ప్రముఖ పర్యావరణ ఉద్యమ కారులు , తెలుగు ప్రభ ఎడిటర్ సమయ మంత్రి చంద్రశేఖర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ.... ప్రభుత్వాలు పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను, గిరిజన ఆవాసాలను ఎంచుకుని, ఎవరూ అడగరనే ఉద్దేశంతో ఎలాంటి కుట్రలు పన్నుతాయి అని, ఇక్కడ వ్యవసాయ అనుకూక భూములు పంటలు పండించే ప్రజలు అత్యధికంగా ఉన్నారని, కూరగాయలు , డైరీ ఉత్పత్తులు హైదరాబాద్ పట్టణానికి ఇచ్చే గ్రామం సిద్దాపూర్ అన్నారు. ఒక పక్క ప్రసిద్ధి పొందిన జహంగీర్ పీర్ దర్గా ఉన్నా అది ఈ ప్రభుత్వానికి కనిపించలేదా ? ఇక్కడి పడే వర్షం గొలుసు కట్టు చెరువుల వల్ల ఈ కలుషిత నీరు హిమాయత్ సాగర్ లోకి వెళ్లి హైదరాబాద్ పాత బస్తీకి తాగు నీరు వల్ల అక్కడి ప్రజలు కూడా అనారోగ్య పాలు అవటం దీనిని అక్కడి ప్రజలకు చెప్పి వారి మద్దతు కూడా తీసుకునే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ నిరాహార దీక్షలతో పాటు ఇంకా ప్రత్యక్ష కార్యాచరణను పెంచాలని, ఇంకా ప్రజలను పార్టీలకు అతీతంగా కదిలించి సాధించాలని , స్థానిక ప్రజా ప్రతినిధులే కాదు ప్రజా ఉద్యమానికి పీఠాలు కదలక మానదు. ఈ ఉద్యమానికి అన్ని విధాలుగా సహకరిస్తానని, పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేదానికి జేఏసి చైర్మన్ రాంబాల్ నాయక్ అధ్యక్షత వహించారు. 29 వ రోజు రిలే నిరాహారదీక్షలో కోడిచర్ల ప్రజలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మూర్చ అఫ్షర్ పాషా, సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో చైర్మన్ వడ్డే బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్లు గూని మహేష్, బిచ్యా నాయక్, గ్రామ కమిటీ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, నరేందర్ రెడ్డి, బాబురాజ్ నాయక్, నగేష్ నాయక్ మరియు కోడిచర్ల సర్పంచ్ దయ్యాల కిష్టయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ హితముని జంగయ్య, మల్లేష్, మహేష్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజప్ప, బి.శేఖర్, శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

అన్నంలో పురుగులు.. స్నానానికి నీళ్లు లేవు

: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక సందర్శన

*** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, తాగునీరు అందించాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులు విస్మరిస్తున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో అందిస్తున్న ఆహారంలో పురుగులు వస్తున్నాయని, నాణ్యమైన ఆహారం అందడం లేదని, భోజనం విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, స్నానానికి నీళ్లు లేవని, త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గదులు సరిపడలేక లేక, తరగతి గదుల్లోనే పిలుస్తున్నామని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, తాగునీరు, వసతి వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యతను గుర్తుచేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, యోగక్షేమాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.

*** సోషల్ మీడియాలో రీల్స్‌కే పరిమితమా..?**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో రీల్స్ కే పరిమితమయ్యాడా అని ప్రశ్నించారు. రీల్స్ లో గొప్పలు చెప్పుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదని తీవ్రంగా విమర్శించారు.

*** మూడేళ్లుగా కొనసాగుతున్న గదుల నిర్మాణం.. పూర్తయ్యేదెప్పుడో..?**

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినుల కోసం నిర్మిస్తున్న అదనపు గదుల పనులు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇంకా పూర్తికాకపోవడంపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గదుల కొరత కారణంగా విద్యార్థినులు తరగతి గదుల్లోనే నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్ష

ప్రజాస్ఫూర్తి,భైంసా :నిర్మల్ జిల్లాలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు.పరీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో మొత్తం హాజరు శాతం 97.41గా నమోదైనట్లు జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు మొత్తం 889 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 866 మంది పరీక్షకు హాజరయ్యారు. మరో 23 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష కేంద్రాల వారీగా హాజరు వివరాలు పరిశీలిస్తే.. భైంసా ఉన్నత పాఠశాలలో 146 మందికి గాను 138 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భైంసాలో 143 మందికి గాను 143 మంది, జుమ్మెరత్‌పేట్ పాఠశాలలో 173 మందికి గాను 170 మంది, సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాలలో 173 మందికి గాను 171 మంది, ఖానాపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 254 మందికి గాను 244 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున పంచాయతీరాజ్ శాఖకు చెందిన కార్యదర్శులను ఇన్విజిలేటర్లుగా నియమించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారి, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌తో పాటు సెంటర్ లెవల్ అబ్జర్వర్లను నియమించి పర్యవేక్షణ చేపట్టారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి కేంద్రంలో పోలీసు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

త్యాగాల పునాదులపై ఆవిర్భవించిన డివైఎఫ్ఐ



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం: డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మంచి కంటి భవన వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళంగి హరికృష్ణ సంఘం పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు దేశ యువత హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తోందని , నిరుద్యోగం, పేదరికం, సామాజిక అసమానతలు, విద్యారంగ సమస్యలకు వ్యతిరేకంగా యువతను సంఘటితం చేస్తూ ప్రజాస్వామిక, లౌకిక, ప్రగతిశీల విలువల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు ,భూక్యా రమేష్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధరావత్ శివ, లకావత్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు వీరబాబు కిషోర్ నాయకులు మంగీలాల్ సతీష్ పాల్గొన్నారు.

షటిల్ క్రీడాకారుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరం




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: నిత్యం తమతో కలిసి షటిల్ ఆడుతూ, నవ్వుతూ తిరిగే వెలుగు కరుణాకర్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందడం సహచర క్రీడాకారులను తీవ్ర విషాదానికి గురిచేసింది. డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో తోటి క్రీడాకారుల ఆరోగ్యమే తన ఆరోగ్యంగా భావిస్తూ, షటిల్ ఆడే ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్వీ ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి షటిల్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డా. ఊర రామమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్య నిపుణులు డా. అలక ప్రేమ్ కుమార్ క్రీడాకారులను పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితిపై తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా డా.ఊర.రామమ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఒక తోటి క్రీడాకారుడిని కోల్పోయిన బాధ నుంచి పుట్టిన ఈ ఆలోచన.. మరెంతోమంది క్రీడాకారుల ప్రాణాలకు భరోసా కల్పించే మంచి ప్రయత్నంగా నిలిచిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన ఆర్వీ హాస్పిటల్ నిర్వాహకులు డా.అలక ప్రేమ్ కుమార్ కు డా.ఊర రామమ్మూర్తి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తోటి క్రీడాకారుడి జ్ఞాపకార్థం, ఇతరుల ప్రాణాల పట్ల బాధ్యతతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డా. ఊర రామమూర్తి యాదవ్ ను పలువురు అభినందించారు. వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు పెరుగుతున్న ఆదరణ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఆదరణ పెరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ ఎంపికలను కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామ నరసింహారావు లు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంటులో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా టీం కొరకు 25 మంది క్రీడాకారులను ప్రత్యేక క్యాంపుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎస్ కె.ఇమామ్,రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, ఇంద్రారెడ్డి, కోటి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు!



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా :మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అభిమానులు, నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ఉత్సాహభరితంగా సాగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సాయి బాలాజీ గార్డెన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ రాందాస్ చౌరస్తా వరకు చేరుకుంది. ర్యాలీ పొడవునా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం రాందాస్ చౌరస్తా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వేడుకల ప్రాంగణం అభిమానుల సందడి, నినాదాలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక,పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

విద్యానగర్ కాలనీ ఆలయ ప్రాంగణంలో నూతన శోభ

*** షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామం నందు గల షిరిడి సాయిబాబా మందిరం ,శ్రీ శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ ను ఆదివారం నాడు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యానగర్ కాలనీ అభివృద్ధిలో మరో ముందడుగు పడిందని , ఆలయాల అభివృద్ధికి ఇటువంటి నిర్మాణాలు దోహదపడతాయని , భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు , స్థానికంగా వ్యాపార అవకాశాలు మెరుగుపడేందుకు షాపింగ్ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు పూర్ణచందర్రావు , బిక్క సాని నాగేశ్వరరావు , మేయర్ మూడ్ గణేష్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి , విద్యానగర్ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ , వివిధ వార్డ్ మెంబర్స్ , గ్రామ పెద్దలు కృష్ణమోహన్ , భాగం మాధవరావు , రామారావు , మహేశ్వరరావు ,యేలాద్రి , అల్లాడి నరసింహారావు , వీరభద్రం , చారి తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో దివంగత ఫీల్డ్ అసిస్టెంట్ సునీత జయంతి వేడుక


*** రాయినిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ సునీత జ్ఞాపకార్థం పలుసేవా కార్యక్రమాలు**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ఇటీవల మృతి చెందిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ధరావత్ సునీత జన్మదినాన్ని పురస్కరించుకుని జయంతి వేడుకలను కోదాడలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదాబీ రంజాన్, అప్పన్నపేట ఫీల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి సతీష్ బాబు ఆధ్వర్యంలో అనాధాశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు.సునీత జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం పట్ల ఆశ్రమ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేసి, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్, రమాదేవి, వెంకట్‌రెడ్డి, బానోతు పున్నం, స్వామిదాసు, మేకపోతుల సరిత, ఎల్లమ్మ, అనిత, గోపినాథ్, శ్రీను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలి

*** జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్**

ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా:రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాలు బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే విక్రయించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్ బియ్యానికి కిలోకు గరిష్ట చిల్లర ధరలు బిపిటి / కెఎన్ఎం కిలో రూ. 66/, ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా కిలో రూ. 74/, హెచ్ఎంటీ / జెఎస్ఆర్ కిలో రూ. 79/గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరల వివరాలతో కూడిన ప్రభుత్వ బ్యానర్ ను రైస్ మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాల వద్ద వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) ఆదేశాల మేరకు, జిల్లా పౌర సరఫరాల అధికారి పట్టణంలోని బియ్యం విక్రయ దుకాణాలను ఆకస్మికంగా



తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యాన్ని విక్రయించాలని, ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విక్రయదారులను హెచ్చరించారు. ధరల పట్టిక ప్రదర్శనలో లేదా నిర్ణయించిన ధరల అమలులో ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎవరైనా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే, ఆ విషయాన్ని వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం, ఖమ్మం దృష్టికి తీసుకురావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

*** ఘనంగా యుటిఎఫ్ జిల్లా మహాసభలు**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రంలో యుటిఎఫ్ 7వ జిల్లా మహాసభలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అయినవి.ఈ సందర్భంగా నకిరేకల్ మండల కేంద్రంలో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, కేవలం ఉపాధ్యాయులు మాత్రమే దానికి బాధ్యులు కారని, బడులు ఉన్నచోట విద్యార్థులు లేరని విద్యార్థులు ఉన్నచోట బడులు లేవని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వాటికి కారణాలను అన్వేషించాలని అన్నారు.నూతన విద్యా విధానం పేరిట విద్యావ్యవస్థ ధ్వంసం అయిందని విద్యార్థులలో హేతువాద దృక్పథాన్ని పెంపొందించినప్పుడే సామాజిక విలువలు పెప్పందుతాయని తెలిపారు.12 వేల పాఠశాలల్లో తరగతికి ఆరేడు మంది విద్యార్థులు ఉన్నారని వాటిలో ఎన్రోల్మెంట్ పెంచడానికి కారణాలను ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని పట్టణీకరణ జరుగుతున్న చోట పాఠశాలను కొత్తగా స్థాపించడం లేదని ప్రభుత్వంలోని అన్ని రకాల పాఠశాలలో ఒకేచోట ఉండటం వల్ల ప్రాంతాలలో అసలే బడులు లేనందున పేద ప్రజలకు విద్య సరైన రీతులో అందటం లేదని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో పాటు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లయితే ఎన్రోల్మెంట్ పెరుగుతుందని చెప్పారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వర్క్ అడ్జస్ట్మెంట్



విషయములో 25 జీవో ప్రకారము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిందని విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పాఠశాలలను మూసివేయాలని ముఖ్యమంత్రి చెబుతున్నారని 2010 ఆగస్టు 23 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ప్రస్తుతం 25 లక్షల మంది ఉపాధ్యాయులు దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా టెట్ క్వాలిఫై కాలేదని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పరిష్కార కోసం కృషి చేయడం లేదని అన్నారు.అడిషనల్ కలెక్టర్ యన్.ప్రేమకరణ్ రెడ్డి* టి ఎల్ ఎం స్టాల్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అభ్యుదయవాదులు ప్రజాసంక్షేమాన్ని కోరుకుంటారని భగత్ సింగ్ లాంటివారు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని వారి అడుగుజాడల్లో దేశం కోసం ప్రజల కోసం బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్గొండ జిల్లా ఈ మహాసభలలో ప్రభుత్వ బడుల గురించి చర్చించాలని వాటిని బలోపేతం చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలని అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తేవాలని ఉపాధ్యాయుని ప్రభావం విద్యార్థులపై ఉన్నప్పుడే మంచి విద్యార్థిగా ఎదుగుతాడని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా బోధన చేయాలని యంగ్ ఇండియా స్కూల్స్ ను రూరల్ ఏరియాలలో ప్రారంభించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని పేద పేద పిల్లలకు నాణ్యమైన గుణాత్మకమైన ఉచిత విద్య అందుతుందని ఏ వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువమంది విద్యార్థులు చేరడానికి కారణాలేమిటి అని విశ్లేషించాలని నల్లగొండలో ఎన్రోల్మెంట్ పెంచటానికి జిల్లా విద్యాశాఖ కృషి చేస్తుందని అన్నారు టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులుబక్కా శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శిలు పెరుమాళ్ల వెంకటేశం, ఎన్ సోమయ్య, రాష్ట్ర పూర్వాధ్యక్షులు సి ఎస్ రాములు,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, కట్టంగూర్ సర్పంచ్ శ్రీమతి శ్యామల శేఖర్, ఎఫ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ సర్రా శేఖర్ రెడ్డి,జిల్లా కోశాధికారి వీ రాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎన్ సరళ, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నరసింహ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎం యాదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ , మరియు జిల్లా కార్యదర్శులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమీక్షా సమావేశానికి తరలిరండి

*** కడియం వెంకట్‌రెడ్డి పిలుపు**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు నవంబర్ 2వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజూర్‌నగర్‌లోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని హుజూర్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, గరిడేపల్లి మాజీ ఎంపీటీసీ స్వప్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఓటరు నమోదు హుజూర్‌నగర్ ఇన్‌చార్జి కంచర్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అధ్యక్షత వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల,



పట్టణాలు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, ఉద్యమకారులు, అభిమానులు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పార్టీలెన్ని మారినా అబద్ధాలు మానని మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

*** మంత్రి ఉత్తమ్ నిర్మించిన బ్రిడ్జికి తన ఘనతగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: నియోజకవర్గ అభివృద్ధిని అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోకుండా,ఇప్పుడు ఇతరులు చేసిన అభివృద్ధి పనులను తన ఖాతాలో వేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని స్థానిక సర్పంచ్ ఆకుల కృష్ణయ్య విమర్శించారు.శాసనసభ్యుడిగా నాలుగేళ్లు పదవిలో కొనసాగిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన సైదిరెడ్డి, నేడు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గరిడేపల్లి మండల పరిధిలోని కుతుబ్‌షాపురం గ్రామ ప్రజల చిరకాల కోరికైన సాగర్ ఎడమ కాలువపై బ్రిడ్జి నిర్మాణాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.2.20 కోట్ల వ్యయంతో పూర్తి చేయించారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగడమే కాకుండా, రైతుల రవాణా సమస్యలకు కూడా పరిష్కారం లభించింది.అయితే గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కనీసం గ్రామంలో తట్ట మట్టి కూడా పోయించలేని సైదిరెడ్డి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో నిర్మితమైన బ్రిడ్జిపై నిలబడి ఫొటోలు దిగుతూ, ఆ నిర్మాణం తానే చేయించినట్లు ప్రచారం చేసుకోవడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. అధి కారంలో ఉన్నప్పుడు చేయని పనులను, ఇతరులు చేసి చూపిస్తే వాటిని తన ఘనతగా చెప్పుకోవడం ప్రజలను అవమానించడమే. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎవరు మంజూరు చేయించారు? నిర్మాణానికి ఎవరు కృషి చేశారు? అనే విషయాలు ఈ ప్రాంత ప్రజలకు స్పష్టంగా తెలుసు.పార్టీలు మారినంత మాత్రాన గత చరిత్ర మారదని, అబద్ధపు ప్రచారాలతో ప్రజల విశ్వాసాన్ని పొందలేరని సైదిరెడ్డి గుర్తుంచుకోవాలి.ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాలిని సైదులు,కారింగుల రామయ్య,ఆకుల రాజీవ్, కారింగుల సతీష్, పెద్దపోలు సైదులు,వనపట్ల రమేష్, సురభి పిచ్చయ్య, సురభి హనుమంతు తది తరులు పాల్గొన్నారు.

త్యాగాల స్ఫూర్తితో పోరాడుదాం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దేశ విముక్తికై పోరాడాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.నవంబర్ 1 నుంచి 7 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎంఆర్వో ఆఫీసు ఎదుట రంగదాసు స్థూపం వద్ద జెండా ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల పేదరికం,నిరుద్యోగం పెరుగుతున్నాయని, రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని,ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పూనెం ప్రభాకర్, ముంజంపల్లి వీరన్న, ఉమ్మగాని సత్యం, ఆవల కట్టయ్య, ముయ్యబోయిన భద్రక్క,బోట్ల గౌతం, ఈక బిక్షం,ఇరుగు అనిల్,బొర్రుల మోషు,సూరయ్య, రాజుల శ్రీను, భానోతు సందీశ్వర్, తరుణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో బీజేపీని బలోపేతం చేయాలి



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: నాగర్ కర్నూల్ జిల్లా కడల్ గ్రామంలో తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయ్ పూర్ ఎంపీ, జాతీయ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మనలాల్ రావత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా గిరిజన తండాల నుంచి పార్టీని బలోపేతం చేస్తూ, ప్రతి తండాలో పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఎస్టీ మోర్చా కీలక పాత్ర పోషించాలన్నారు. గిరిజన ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గూగులోతు సురేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు మనలాల్ రావత్ తో పలు అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా బృందంతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

కామ్రేడ్ పొట్ల రామనరసయ్య త్యాగం గొప్పది



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: కామ్రేడ్ రామనర్సయ్య అమరత్వానికి అర్ధ శతాబ్దం అయిన సందర్భంగా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో 50 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించి విప్లవ జోహార్లు తెలియజేశారు.ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడారు. గడ్డిపల్లిలో 50 వ వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి చిహ్నంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు వి నరసింహారావు, కామల్ల శ్రీను, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి హమాలీ యూనియన్ జిల్లా నాయకులు పుల్లెంల సైదులు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహారావు, హుస్సేన్, శ్రీను, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ,పద్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ, సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇళ్లు అందించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల కమిటీని అభినందించారు. అధ్యక్షుడిగా బోయిని నరేంద్ర (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా గండి ప్రవీణ్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షుడిగా గాడిపెల్లి సందీప్ (మన సాక్షి), కోశాధికారిగా దుంపల శ్రీనివాస్ (తొలి వెలుగు), సహాయ కార్యదర్శిగా మాచర్ల ఉపేందర్, సభ్యులుగా శ్రీరాం సాంబయ్య (వార్త), గునిగంటి మహేష్ (తొలి వార్త) ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గాడిపెల్లి శ్రీనివాస్, సలహాదారు అనంతగిరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లో అర్ధరాత్రి దారుణ హత్య

- చేతులు కాళ్లు చీరలతో కట్టి, సుధాకర్ స్వామిని కడతేర్చిన దుండగులు

- బంగారు, వెండి ఆభరణాలు, నగదు, కారుతో పరారు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో అర్ధరాత్రి దారుణ హత్య స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం మార్కండేయ నగర్ లో రాళ్లబండి సుధాకర్ స్వామి(50) కొలుపు చెప్పూ, దేవుని పూజలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పూజలు చేసినందుకు గాను ప్రజలు బంగారం, నగదు సమర్పించేవారు. తన మేనల్లుడు గుర్రం సురేష్ చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో,తన వద్దనే ఉంచుకొని పెంచి పోషించాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి 7గంటలకు సురేష్ తన భార్యతో కలిసి మేనమామ ఇంటికి వెళ్లి, ఆయనతో మాట్లాడి రాత్రి 9:30గంటల తిరిగి తన ఇంటికి వెళ్లాడు. అదే రాత్రి 11గంటలకు మేనమామకు ఫోన్ చేయగా, పవన్, అతని స్నేహితుడు హర్షు తన వద్దకు వచ్చారని, వారితో మాట్లాడిన తర్వాత నిద్రపోతానని చెప్పినట్లు తెలిపాడు. ఆదివారం అర్ధరాత్రి దాదాపు 1గంటలకు తన మేనమామ మొబైల్ ఫోన్ నుంచి వాట్సాప్ వాయిస్ మెసేజ్‌లు వచ్చాయి. వాటిని గమనించిన అనంతరం సురేష్ తన మేనమామ ఇంటి సీసీ కెమెరాలను పరిశీలించగా అవి పనిచేయకపోవడంతో, అనుమానం వచ్చి బయటకు వచ్చి చూశాడు. ఇంటి గేటు, మెష్ డోర్ తెరిచి ఉండటంతో పాటు ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన టాటా సఫారీ కారు కనిపించకపోవడంతో, వెంటనే 112నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించారు. మొదటి అంతస్తులోని బెడ్‌రూమ్‌లో మృతుడు మంచంపై బోర్లా పడి ఉండి, చేతులు, కాళ్లు చీరలతో కట్టివేయబడి, రక్తపు మరకలతో మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. బంగారు, వెండి ఆభరణాలు, సఫారి కారు నెంబర్ (టీజీ 30 ఏ 5659), ఐఫోన్ 16ప్రో మాక్స్, నగదు సుమారు రూ.9లక్షలు ఎత్తుకెళ్లినట్లు, ఈ సంఘటనలో పవన్, అతని స్నేహితుడు హర్షుపై అనుమానం ఉన్నట్లు సురేష్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు చౌటుప్పల్ సీఐ సతీష్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

గురుకుల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

*** రాజన్న సిరిసిల్ల పీ.ఆర్.జీ.టి.ఏ. నూతన జిల్లా కమిటీకి విద్యాధికారి హామీ**



ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఏర్పాటైన పీ.ఆర్.జీ.టి.ఏ. కార్యవర్గానికి జిల్లా విద్యాధికారి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శంకర్ బాబు, జనరల్ సెక్రటరీగా మనోహర్, వైస్ ప్రెసిడెంట్‌గా కవిత, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్లుగా తిరుముల, రమేష్, సెక్రటరీగా ఎల్లేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

కుక్కల గుంపులతో కంగారు.. కోతుల బెడదతో బేజారు!

*** ముస్తాబాద్‌లో ప్రజల అవస్థలు**

*** మండల కేంద్రంలో వీధివీధినా కుక్కలు, కోతుల స్వైరవిహారం**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోకుక్కలు,కోతుల బెడదరోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో వీటి సంచారం పెరగడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లలు, పెద్దవారు అనే తేడా లేకుండా కుక్కలు దాడులకు పాల్పడుతుండటంతో ప్రజలు భయంతో బయటకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఎక్కడి నుంచివచ్చిదాడి చేస్తాయోనన్న ఆందోళన స్థానికులను వెంటాడుతోంది.

*** చిన్నారుల నుంచి పెద్దల వరకు తప్పని కుక్కల భయం**

కుక్కల గుంపులు వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నాయి. చిన్న పిల్లలు బయటకు వెళ్లాలన్నా, పెద్దవారు తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగించాలన్నా భయపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలంటేనే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులపై గుంపులుగా తిరిగే





కుక్కల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం ఎదురవుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో అత్యవసర పనులపై బయటకు వెళ్లాల్సి వచ్చినా కుక్కల బెడదతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు.

*** పెంకుటిళ్లపై కోతుల దాడులు.. ఇళ్లలో వస్తువులు చిందరవందర**

కోతుల బెడద కూడా ముస్తాబాద్ ప్రజలకు మరో సమస్యగా మారింది. కోతులు పెంకుటిళ్లపైకి ఎక్కి పెంకులను తొలగిస్తూ ఇళ్ల పైకప్పులను ధ్వంసం చేస్తున్నాయి. అంతటితో ఆగకుండా ఇళ్లలోకి చొరబడి కనిపించిన వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. ఇళ్లలోని నిత్యావసర వస్తువులు, పంట సామాన్లను చెల్లాచెదురు చేస్తూ నష్టం కలిగిస్తున్నాయి. దీంతో ఇళ్లలో ఉన్న సామగ్రిని కాపాడుకోవడం స్థానికులకు ఇబ్బందిగా మారింది. కోతులు ఎప్పుడు ఇంట్లోకి చొరబడతాయోనని ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది.

*** మాంసం దుకాణాల వద్ద కుక్కల గుంపుల హల్‌చల్**

ఆదివారం వచ్చిందంటే చాలు మాంసం దుకాణాల వద్ద కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయి. ఒకేసారి పెద్ద సంఖ్యలో కుక్కలు సంచరిస్తుండటంతో అటుగా వెళ్లే వారు ఆందోళనకు గురవుతున్నారు. దుకాణాల పరిసరాల్లో కుక్కల గుంపుల హల్‌చల్ స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు కోతులు కూడా గుంపులుగా సంచరిస్తూ ఇళ్లపైకి ఎక్కడం, ఇళ్లలోకి చొరబడటం వంటి చర్యలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

*** ప్రజల ఇబ్బందులు పట్టించుకునేదెవరు?**

కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏం చేస్తోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చిన్నారులు, పెద్దలు, వాహనదారులు, గృహస్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యపై పట్టింపు లేకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకవర్గంపై లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు.

*** పాలకవర్గం స్పందించేది ఎప్పుడో?**

ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇప్పటికైనా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కలు,కోతుల బెడదను నిర్లక్ష్యం చేయకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు స్పందించాల్సిన పాలకవర్గం ఎప్పుడు మేల్కొంటుందోనని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఇళ్లకు, వస్తువులకు నష్టం కలుగుతున్నా పట్టించుకోకపోతే ఎలా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం స్పందించి ముస్తాబాద్‌లో కుక్కలు, కోతుల బెడదకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

20 వ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె

ప్రజాస్ఫూర్తి,భైంసా : జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా ఉద్యోగులు తమ చేతులపై మెహందీతో డిమాండ్లు రాసుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ జీవితాల్లో ఆర్థిక భరోసా, ఉద్యోగ భద్రత లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

*** 20 ఏళ్ల సేవలకు తగిన గుర్తింపు ఏదీ?.....**

ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ వేతనాల్లో తగిన పెరుగుదల లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉద్యోగులు తెలిపారు. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, నిత్యావసర ఖర్చులు పెరిగిపోవడంతో చాలీచాలని



జీతాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు.సేవలకు తగిన గౌరవం కల్పించాలి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని,గ్రామీణ స్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య కార్యక్రమాల అమలులో వారు నిరంతరం పనిచేస్తున్నారని ఉద్యోగులు పేర్కొన్నారు.రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న తమ జీవితాల్లో స్థిరత్వం కల్పించేలా ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కేవలం హామీలతో కాకుండా తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకొని, ఉద్యోగులను క్రమబద్ధీకరించే ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

లీజు పేరుతో గలీజు పని



రైతులను మోసం చేసిన మఠా వల పన్ని పట్టిన ఆదిలాబాద్ పోలీసులు

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని రైతులను లక్ష్యంగా చేసుకుని, లీజు పేరుతో నమ్మించి ట్రాక్టర్లను మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని,ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్లను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.వివరాల్లోకి వెళితే... మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన యోగేష్ పాటిల్,సోహెల్ రెహాన్, ఆసిఫ్ అనే ముగ్గురు వ్యక్తులు, మరో ఇద్దరు పీతాంబర్,అంబరావులతో కలిసి ముఠాగా ఏర్పడి ఆదిలాబాద్ జిల్లాలోని ఫైనాన్స్ ట్రాక్టర్ యజమానులను లక్ష్యంగా చేసుకున్నారు. ట్రాక్టర్లపై ఉన్న ఫైనాన్స్ బకాయిలను తామే చెల్లిస్తామని నమ్మించి, లీజు ప్రాతిపదికన ట్రాక్టర్లను తీసుకుని మహారాష్ట్రకు తరలించారు. మొత్తం 9 ట్రాక్టర్లను తరలించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.ఈ ముఠాకు స్థానికంగా కొందరు వ్యక్తులు సహకరిస్తూ రైతులను నమ్మించి ట్రాక్టర్లను అప్పగించేలా చేశారు. ఇందుకు గాను ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10,000 చొప్పున కమిషన్ తీసుకున్నట్లు గుర్తించారు.విశ్వసనీయ సమాచారం తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒక బృందం మహారాష్ట్రలోని అమరావతికి వెళ్లి 5 ట్రాక్టర్లను, మరో బృందం చిక్లీ ప్రాంతంలో ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుంది. మొత్తం 6 ట్రాక్టర్లను రికవరీ చేసి, ఈ మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు యోగేష్ పాటిల్‌తో పాటు స్థానికంగా సహకరించిన నలుగురిని అరెస్ట్ చేశారు.ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులు లీజు పేరుతో వచ్చే గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి తమ వాహనాలను అప్పగించవద్దని ఎస్పీ సూచించారు. ఫైనాన్స్ బకాయిలు చెల్లిస్తామని చెప్పే వ్యక్తుల వివరాలను పూర్తిగా పరిశీలించాలని, ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో అమాయక రైతులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని వారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్,ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసలు బాసిన వీరుడికి ఘన నివాళి

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఆదివాసీల ఆశాజ్యోతి కొమురం భీమ్ 86వ వర్ధంతి మానుకోట జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని భీమ్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురం భీమ్ అని పేర్కొన్నారు.ఆయన పోరాట ఫలితంగానే రాజ్యాంగంలో 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ వచ్చాయని, జల్, జంగల్, జమీన్ పై హక్కు కోసం పోరాడారని తెలిపారు.ఈ



కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రమణా లక్ష్మయ్య, బీజేపీ నాయకుడు యాప సీతయ్య, వాసం ఆనంద్, భద్రయ్య,పొడుగు నర్సయ్య, రామనాథం, నాగేశ్వరరావు,బద్రి, దస్తగిరి,వట్టం శంకర్,భాగ్యమ్మ,సుశీల, మల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

భారత్ కో జానో పోటీల్లో ఎంజేపీ విద్యార్థుల సత్తా



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో 'భారత్ కో జానో పరీక్ష 2026', బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.విద్యార్థుల్లో దేశభక్తి, భారతీయ సంస్కృతి,చరిత్ర, విజ్ఞానంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో ఎంజేపీ పాఠశాల విద్యార్థులు జూనియర్, సీనియర్ రెండు విభాగాల్లోనూ విజేతలుగా నిలిచి ప్రతిభ చాటారు. విజేతలు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు అర్హత సాధించారు.ఈ పరీక్షలో 17కు పైగా పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన 104 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి శాఖ అధ్యక్షుడు వి. రామకృష్ణ,కార్యదర్శి జయప్రకాశ్ లోయ, కోశాధికారి ఆర్. గణేష్ కృష్ణ,రాష్ట్ర బాధ్యులు వి.వి. నాగేందర్, కన్వీనర్ విశ్వనాధం నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమానికి జీకే దివ్యయాత్ర, వీఎంసీ వాసవీ మాత కార్పొరేషన్ సంస్థలు ప్రాయోజకులుగా సహకరించాయి. వీఎంసీ కార్యదర్శి వి. కిరణ్, కోశాధికారి ఎం. శ్రవణ్, సంయుక్త కార్యదర్శి ఎం. నవీన్ సహకారం అందించారు.

అమరుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: భూమి కోసం,భుక్తి కోసం,దేశ విముక్తి కోసం అమరులైన వీరుల ఆశయ సాధనకై పునరంకితం కావాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు.అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరంగదాసు స్థూపం, మాధవన్న స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాలను ఎగురవేశారు.శ్రీరంగదాసు స్థూపం నుంచి నెహ్రూ,మదర్ థెరిసా,బస్టాండ్ సెంటర్ మీదుగా బట్టు అంజయ్య స్మారక భవనం వరకు డప్పు కళాకారులతో ర్యాలీ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ,విప్లవ వీరుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.వారి ఆశయాల సాధనకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హలవత్ లింగన్న, పర్వత కోటేశ్వరరావు,శ్రీధర్, సామ పాపయ్య, బట్టు చైతన్య,ఎస్కే బాబు,చారి,హరీష్, తెలబోయిన కృష్ణ, జబ్బర్,వెంకన్న, రమ,ఏకాంబరం, ముత్తయ్య,కవిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావి వద్ద యువకుడి ఆత్మహత్య.. కొత్తపల్లిలో విషాదం



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లో విషాద ఘటన చోటు చేసుకుంది. లింగాలఘణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గర్వం దుల కృష్ణ (28) ఆదివారం వ్యవసాయ బావి వద్ద ఉరేసుకొని ఆత్మహత్యకు పా ల్పడ్డాడు.ఈ ఘటనపై సమాచారం అం దుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.ఘ టనకు గల కారణాలు ఇంకా తెలియా ల్సి ఉందని, ఎస్.ఐ కె.కిషోర్ కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. యువకుడి మృతితో కొత్త పల్లి గ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి.

రైల్వే ట్రాక్‌పై దొరికిన బ్యాగు అప్పగింత

*** కీమెన్ దయానంద్ నిజాయితీకి అభినందనలు.**



జనగామ,ప్రజాస్ఫూర్తి: విధి నిర్వహణ లో నిజాయితీ, బాధ్యతాయుతంగా వ్యవహరించి కీమెన్ దయానంద్ పలు వురి ప్రశంసలు అందుకున్నారు. జనగా మ రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్‌పై ఓ బ్యాగును గుర్తించిన ఆయన వెంట నే అప్రమత్తమై సంబంధిత అధికారుల కు సమాచారం అందించారు. అనంత రం బ్యాగును జనగామ స్టేషన్ మాస్టర్ తో పాటు జీఆర్పీ కానిస్టేబుల్ వెంకన్న కు అప్పగించారు. బ్యాగులో విలువైన వస్తువులు ఉన్నట్లు గుర్తించిన కానిస్టే బుల్ నరేష్, నిజాయితీతో వ్యవహరిం చి బ్యాగును అధికారులకు అప్పగించి న కీమెన్ దయానంద్ ను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణ లో ఆయన చూపిన బాధ్యతాయుత వైఖరి పలువురికి ఆదర్శంగా నిలిచింది.

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సేవలు అభినందనీయం

*** టి జి డబ్ల్యు డబ్ల్యు సి ప్రతినిధులకు ప్రభుత్వ అధికారుల సన్మానం**



ప్రజాస్ఫూర్తి, జన్నారం:తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి (టి జి డబ్ల్యు డబ్ల్యు సి) మానవత దృక్పథంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు ప్రభుత్వ అధికారులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ చింతల్ కు చెందిన సయ్యద్ ముస్తఫా సౌదీఅరేబియాలో గత కొద్ది రోజుల క్రితం మరణించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గల్ఫ్ దేశాలలో మరణించిన వారికి 5 లక్షల అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి టి జి డబ్ల్యు డబ్ల్యు సి సభ్యులు అభినందనలు తెలియజేశారు. సౌదీ అరేబియాకు ఉపాధి నిమిత్తం వెళ్లిన సయ్యద్ ముస్తఫా అక్కడే మరణించడంతో అతని భార్య ,ఒక్క అమ్మాయి అనాధాలగా మిగిలిపోయారు, బాధిత కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని ప్రజావాణి కేంద్రానికి తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి ప్రవాసి ప్రజావాణి లో అలియా పాతిమా వారి అమ్మాయి అమరిర పాతిమా వారికి 5లక్షల మృతధనం ఇవ్వాలి అని ప్రవాసి ప్రజావాణిలో పిర్యాదు చేశారు. గల్ఫ్ కార్మికుల పరిరక్షణ కోసం టి జి డబ్ల్యు డబ్ల్యు సి వారు రూ.5 లక్షల పరిహారం కోసం ప్రజావాణిలో ఫిర్యాదుకార్మికుల సంక్షేమ సమితి కొన్ని సంవత్సరాల నుండి నిరంతరం కృషి చేస్తోందని భావించిన ప్రభుత్వ అధికారులు తెలంగాణ ప్రజాభవన్ లో ప్రజావాణి ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి, ఎన్నారై సెల్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, కన్వీనర్ సంద సుదర్శన్ లను శాలువాతో సత్కరించి సన్మానించడం అభినందియమని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లైజన్ ఆఫీ తనీష్ మునుగోటి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి జయశ్రీ గూడూరి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

*** జిల్లా అధ్యక్షులుగా బాలాజీ , ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్ జిహెచ్ఎంఏ ప్రధానోపాధ్యాయుల సంఘ ఎన్నికలు బాబు క్యాంప్ హై స్కూల్ నందు ఖమ్మం జిల్లా సంఘ అధ్యక్షులు వీరస్వామి , పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం కోశాధికారి తుకారం పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘ అధ్యక్షులుగా బి. బాలాజీ ,ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి , ట్రెజరర్ గా జగపతి , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని వారన్నారు .నూతన కార్యవర్గానికి రాష్ట్ర సంఘ కోశాధికారి తోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు

*** 18 పోస్టులకు రాత పరీక్ష పూర్తి.. మరో 43 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థల్లో ఖాళీ గా ఉన్న మొత్తం 61 అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టారు. ఇందు లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎంజేపీటీబీసీరెస్ పరిధిలోని 18 పోస్టులకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించగా, మరో 43 పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తు లు ఆహ్వానించారు.18 పోస్టులకు ప్రశాంతంగా రాత పరీక్ష: మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని సఖి వన్‌స్టాప్ సెంటర్, మిషన్ వాత్స ల్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098లో 13 పోస్టులు, ఎంజేపీటీబీసీడబ్ల్యుఆర్ఈఐఎస్



విద్యాసంస్థల్లో 5 పోస్టుల భర్తీకి ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ పర్యవేక్షణలో రాత పరీక్ష నిర్వ హించారు. మొత్తం 499 దరఖాస్తులు రాగా,278 మంది పరీక్షకు హాజరయ్యా రు. 221 మంది గైర్హాజరయ్యారు. అద నపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి తదితరులు పరీక్షల నిర్వహణను పర్య వేక్షించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో 11పోస్టు లు : జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు 4, రిసెప్షనిస్ట్ కమ్ క్లర్క్ 1, రికార్డ్ అసిస్టెంట్ 1, డిసెక్ష న్ హాల్ అటెండెంట్ 1, ల్యాబ్ అటెండెం ట్లు 2, ఆఫీస్ సబార్డినేట్లు 2 పోస్టులు భర్తీ చేయనున్నారు. నవంబర్ 2 నుం చి 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిం చి, నవంబర్ 6లోగా హాల్‌టికెట్లు జారీ చేయనున్నారు. నవంబర్ 7న రాత పరీక్ష నిర్వహించనున్నారు.మోడల్ పాఠశాలల్లో 32 పోస్టులు : జిల్లా లోని 8 తెలంగాణ మోడల్ పాఠ శాలల్లో ఆర్ట్ టీచర్లు 8, యోగా టీచర్లు 8, కంప్యూటర్ టీచర్లు 8, లైబ్రేరియన్లు 8 పోస్టులు కలిపి మొత్తం 32 పోస్టుల ను అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. నవంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు జిల్లా కలెక్టరేట్‌లోని విద్యా శాఖ కార్యాలయం మొదటి అంతస్తు, గది నంబర్ F27లో దరఖాస్తులు స్వీక రిస్తారు.నవంబర్ 7న ఉదయం 11 గం టలకు ఐడీఓసీ మెయిన్ కాన్ఫరెన్స్ హా ల్‌లో రాత పరీక్ష నిర్వహించనున్నారు.అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులో గా దరఖాస్తులు సమర్పించాలని కలెక్ట ర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. పోస్టుల అర్హతలు, ఇతర పూర్తి వివరా ల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ htt ps://jangaon.telangana.gov.in ను పరిశీలించాలని తెలిపారు.

ఓట్ బచావో – దేశ్ బచావో సభలో పాల్గొన్న

మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి ,ప్రజాస్ఫూర్తి: రాహుల్ గాంధీకి సంఘీభావంగా రాంలీలా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ శ్రేణుల గర్జన.. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓట్ బచావో - దేశ్ బచావో' ఉద్యమానికి మద్దతుగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాహుల్ గాంధీకి సంఘీభావం ప్రకటించి ఓటు హక్కుల



పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి తమ మద్దతును తెలియజేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఆవశ్యకతను భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నినాదాలు చేశారు.ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే చర్యలను సహించేది లేదని నాయకులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. జాలిగం విగ్నేష్ కౌన్సిలర్, ఈరపాక నర్సింహా మాజీ కౌన్సిలర్,మంగ ప్రవీణ్ జిల్లాయువజన కాంగ్రెస్ అధ్యక్షులు, షేక్ మదర్ బబ్లూ, బొల్లపల్లి అశోక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బాలానగర్ టీడబ్ల్యుజేఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలానగర్ మండల నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నవంబర్ 1న నూతన కమిటీ వివరాలను ప్రకటించారు. టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి గడ్డమీది అశోక్, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ విషయాలను వెల్లడించారు. బాలానగర్ మండల నూతన కమిటీకి ముఖ్య సలహాదారుగా 'నవతెలంగాణ' సీనియర్ పాత్రికేయులు బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్‌గా చింత



నర్సింగ్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు మండల పరిధిలోని పలువురు సీనియర్ పాత్రికేయులు నూతన కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... జర్నలిస్టుల హక్కుల సాధన, వారి సంక్షేమమే ధ్యేయంగా ఈ నూతన కమిటీ పనిచేస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

కాచవారిగూడెం లో కంఠమహేశ్వర స్వామి

సురమాంబ తల్లి ఆలయం ప్రారంభం

*** సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాయినిగూడెంసర్పంచ్ గుండు రామాంజి గౌడ్**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:తెలంగాణ గౌడ సమాజానికిసంబంధించినకులదైవాలు కాచవారిగూడెం లో గౌడ కుల దైవం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కుల ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా గౌడ కుల స్తులు స్వామి అమ్మ వాళ్లకు కళ్యాణోత్స వం శ్రద్ధలతో నిర్వహించారు అలాగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి ప్రతీక కంఠమహేశ్వర స్వామి గౌడ సమాజం ఆరాధించే ఇష్టదైవంగా ప్రసిద్ధి చెందారు సురమాంబ తల్లితో కలిసి స్వామివారి కల్యాణోత్సవం గౌడ కుటుంబాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. కులవృత్తి మనకు జీవనాధారం కులదైవం మనకు ఆధ్యాత్మిక బలం సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ మనకు పోరాట స్ఫూర్తి గౌడ జాతి వర్ధిల్లాలి. తెలంగాణ గడ్డపై 17వ శతాబ్దాలు జన్మించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1650 ఆగస్టు 18న జన్మించినట్లు శారితాత్మక కథనాలు పేర్కొంటున్నాయిజనగామప్రాంతంలో కిలాసాపూర్ ఆయనతో ముడిపడిన ముఖ్యమైన శారితాత్మక ప్రదేశం చిన్నతనంలో తండ్రిని కోల్పోయి పాపన్న తల్లి సర్వమ్మ ఎంతో కష్టపడి పెంచింది సాధారణ గౌడ్ కుటుంబంలో జన్మించిన ఆయన కులవృత్తిని కొనసాగిస్తూ సమాజంలో అసమానతలను జమీందారుల జాగీర్దార్ల ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు సామాన్య ప్రజలను వివిధ కులవృత్తుల వారిని ఏకం చేసి సైన్యాన్ని నిర్మించారు మొగల్ పాలకులకు స్థానిక పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి తనకంటూ ఒక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు కిలిసాపూర్ కోట ఆయన చరిత్రకు గుర్తుగా నిలిచింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్, లకారం మాజీ సర్పంచ్ గురుపాదం ,హుజూర్నగర్ మాజీ గౌడ సంఘ అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పెద్ద గౌడు ,గుడిపడి నరేందర్, నల్లగొండ వాస్తవ్యులు అయితగాని శ్రీనివాస్ ,అయితగాని సత్యనారాయణ, అయితగాని శ్రీనాథ్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు

చింతగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీరా నంద నాయక్ ఆధ్వర్యంలో చింతగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం అధ్యక్షులు మైదం మల్లేష్, ఉపాధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, లాకావత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునేసుల శంకర్, కార్యదర్శి బీర్పూర్ తిరుపతి, కొండుకూరు నరేష్, ప్రచార కార్యదర్శి నీరేటి రాజేందర్, సలహాదారులు లకావత్ నందు నాయక్, తాటి శ్రీనివాస్, అరె శిరీష్, బత్తుల లక్ష్మీరాజం, శ్రీపతి కిషన్, నాసాని మల్లికార్జున్, పులి శెట్టి నరసయ్య, మేకల రవి, దాసరి గిరీష్, అజ్మీర తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తమ సాయి శక్తుల కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు

*** మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ఫరూఖ్ నగర్ మండలం చించోడ్ గ్రామం, పటేల్ కుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు గౌస్ ఖాన్, లచ్చు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సాగిన ప్రజా సంక్షేమ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరూ ఐక్యంగా పనిచేసి షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్‌లో లచ్చు నాయక్, శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ కుమార్, నవీన్, గణేష్, రాజేష్, బసు, పి.టి. ప్రకాష్, సోను ప్రకాష్, లడ్డు, సోను, అశోక్, చింటూ, చందర్ నాయక్, మెగ్యా నాయక్, ప్రతాప్ నాయక్, సురేష్, గణేష్ తొల్యా, ప్రసాద్, కిషన్ నాయక్, నాగ చైతన్య, దశరథ్ నాయక్, ధర్మ నాయక్, షక్రు నాయక్, శంకర్ నాయక్, వంశీ, నర్సింహ నాయక్, రేక్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను చున్నుమియా నాయక్, బద్రి, వినోద్ నాయక్, శ్రీను జేనీబీ నాయక్, తరుణ్, సోని నాయక్, నరేష్ నాయక్, రెడ్డి నాయక్, రమేష్ నాయక్, గౌస్ ఖాన్, నవాబ్, ఖదీర్ భాయ్, సిరాజ్, అలీ, ఘనీ మియా, షోయబ్, అను ఎండీ, మోసిన్ ఎండీ, టి. రాజు, అరుణ్, సాయికుమార్, నరసింహ, కిరణ్, ప్రవీణ్, ప్రకాష్ లుపార్టీలోచేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, మచ్చేందర్, స్థానిక మాజీ సర్పంచ్ దామోదర్ తోపాటు బాలరాజ్ పి, లోకేష్, మహమ్మద్, అన్వర్, మహబూబ్, రమేష్, రాజేష్, సిద్దయ్య, అమీర్, జి. శివ, గణేష్, ప్రతాప్, నరేష్, శ్రీను, వినోద్, నర్సింహులు, సద్దాం, ప్రవీణ్, శ్రీను బద్రు, కె. పండు, జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాదాత పరాంకుశం రవీందర్ కుటుంబానికి మిలీనియం అసోసియేషన్ చేయూత

*** రూ.10వేల ఆర్థిక సహాయం**

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గతంలో శారదా నికేతన్ ఉన్నత పాఠశాలను స్థాపించి,సుదీర్ఘకాలం పాటు కరస్పాండెంట్‌గా సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన విద్యాదాత,అందరిచే చిన్నసార్ అని ఆప్యాయంగాపిలవబడే పరాంకుశం రవీందర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే.ఆయన మరణం స్థానికంగా తీరని లోటును మిగిల్చింది.ఆయన అందించిన విద్యా సేవలను గుర్తుచేసుకుంటూ,ఉపాధ్యాయునిపై ఉన్న అపారమైన అభిమానంతో



ఆదివారం 'మిలీనియం అసోసియేషన్' సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, అసోసియేషన్ తరపున రూ.10,0000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ పరామర్శ సహాయ కార్యక్రమాల్లో రేకొండ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,మిలీనియం అసోసియేషన్ అధ్యక్షులు పరుపాటి మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గందె చిరంజీవి, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ చిప్ప తిరుపతి, అసోసియేషన్ సభ్యులు బండారి రవికుమార్, నూకల వెంకటేశ్వర్లు,లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అర్చకులు పరాంకుశం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నియో స్టార్ హాస్పిటల్ అభివృద్ధి చెందాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నియో స్టార్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయం సమీపంలో డాక్టర్ డి.శ్వేతా, ఎంబీబీఎస్ ఆధ్వర్యంలోనూతనంగా ఏర్పాటు చేసిన నియో స్టార్ హాస్పిటల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇలాంటి హాస్పిటల్ సేవలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా చెబుతున్నా..

చౌటుప్పల్ దాటవ్

- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పెరుగుతున్న వయసు రీత్యా.. ఎమ్మెల్యే టికెట్ వస్తుందో రాదోనని.. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఖండించారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తేనే మునుగోడు అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడం, అడిగినవారికి కాదనకుండా దానం చేయడంలో రాజగోపాల్ రెడ్డి దానకర్ణుడని కొనియాడారు. సొంత డబ్బుతో ఏనాడైనా ఒకరికి సాయం చేసావా అని కూసుకుంట్లను ప్రశ్నించారు. చౌటుప్పల్ జాతీయ రహదారి డిపిఆర్ జరిగింది నువ్వు ఎమ్మెల్యే ఉన్నప్పుడు కాదా అని ప్రశ్నించారు.తన పాలకవర్గం ఏర్పాటు అయ్యాకే అండర్ పాస్ పై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధించుకున్నామని గుర్తు చేశారు. చిన్న కొండూరు రోడ్డు వద్ద యూటర్న్ ఇస్తే ప్రమాదాలకు నెలవుగా మారుతుందని, ప్రజలకు దూర భారం జరిగినా, సమాధానం నివారించాలనే కారణం కాంట్రాక్టర్ చెప్పడంతోనే వెనక్కి తగ్గామన్నారు. మంచి జరిగితే మీది.. చెరుకు జరిగితే మాది అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గతంలో సిఎస్ఆర్ నిధులు సిరిసిల్లకు పంపలేదా అని ప్రశ్నించారు.దివిస్ కంపెనీ లో ఉండి తందనాలాడుతూ, త్రిబుల్ ఆర్ డి పి ఆర్ ను మార్చింది కూసుకుంట్లనేనని, నాడు మార్చకపోతే ప్రజలు ఇంత ఇబ్బంది పడేవారు కాదని ఆరోపించారు. దమ్ముంటే దివిస్ వద్ద ధర్నా చేయాలని కూసుకుంట్లకు సవాల్ విసిరారు. కస్తూర్బా పాఠశాలలో గుడ్లు అమ్ముకున్న బాపతే కదా అని ఆరోపించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై బురద జల్లే ప్రయత్నాలను మానుకోవాలని, ఆయన స్థాయి, అర్హత కూసుకుంట్లకు లేదని ఆరోపించారు. ఆడబిడ్డగా చెబుతున్నా, వ్యవహార శైలి మార్చుకోకపోతే చౌటుప్పల్ దాటనివ్వనని హెచ్చరించారు.

శ్రీ మార్కండేయ స్వామి మందిరంలో ఘనంగా

మహా కలశ స్థాపన పూజ



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: జగద్గిరి గుట్ట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొండపై వెలసిన శ్రీ మార్కండేయ స్వామి మందిరంలో నవగ్రహాలు, జంట నాగులు, కళ్యాణ లక్ష్మి విగ్రహాల ప్రతిష్టాపనకు గాను ఆదివారం కళశ స్థాపన పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మార్కండేయ నిర్వహణ కమిటీ,పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీవంశీ భట్టాచర్య బ్రహ్మ అద్వర్యం లో కళశ స్థాపన ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు ఐదుగురు దంపతులు ఈ సందర్భంగా మండల దీక్షను స్వీకరించారు 41 రోజుల తర్వాత నవగ్రహాల స్థాపన నిర్వహించేందుకుగాను ప్రారంభంగా కలశ స్థాపన యంత్రాల అభిషేకం కలశపూజ పవిత్రంగా భావించి కమిటీ వారు నిర్వహించారు. కమిటీ చైర్మన్ మునిపల్లి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని పద్మశాలి సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగాభక్తులకుకంకణధారణ చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గూడూరి లక్ష్మీనరసింహులు, వైస్ చైర్మన్ మాదాసు అనంత రాములు, సంఘం అధ్యక్షులు మాయకోటి ప్రభాకర్, సంఘం నాయకులు తోటరాములు, రవీంద్రబాబు, పల్లే దత్తాత్రేయ, ఎనుగంటి శ్రీనివాస్, బోడ సాయిలు, రంగా భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు



పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు

ప్రభావాన్ని చూపుతుంది.

పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజ పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు.కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువసేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి.పండ్లనుండి అన్నిపోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని అంటున్నారు.



పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది.పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్

సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మొలక పెసర్లు ఓట్స్ చీలా

ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.





సుకుమార్..రాంచరణ్ కొత్త మూవీ

రంగస్థలం సినిమాతో రామ్‌చరణ్‌కు పెద్ద హిట్టిచ్చారు దర్శకుడు సుకుమార్. ఈ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. మెగాస్టార్ చిరంజీవి.. తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు.

డోరతీ ఫేమ్...

రామ్‌చరణ్ హీరోగా నటిస్తోన్న 17వ సినిమా ఇది. ఇందులో డోరతీ ఫేమ్ రిషికాంత్ ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఓపెనింగ్ అవెంట్‌కు అతడు అటెండ్ అయ్యాడు. ఆర్‌సీ 17లో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తోన్నట్లు వార్తలొస్తున్నాయి. పుష్ప, పుష్ప 2 తర్వాత సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న ఈ మూవీ పాన్ ఇండియన్ లెవెల్‌లో తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ కాబోతుంది.

స్పెషల్ అట్రాక్షన్...

ఈవెంట్‌కు రామ్‌చరణ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. స్టైలిష్ లుక్‌లో అటెండ్ అయ్యారు. ఈ వేడుకలో పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబుసానా, టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్‌తో పాటు పలువురు టాలీవుడ్ సెలిబ్రిటీలు పాల్గొన్నారు. రంగస్థలం సినిమాకు భిన్నంగా మోడ్రన్ కథతో స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సుకుమార్ ఈ సినిమాను తెరకెక్కిస్తోన్నట్లు సమాచారం.



గ్యాప్ ఇవ్వలేదు...వచ్చింది

రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు తెరపై కనిపించి ఐదేళ్లు దాటిపోయింది. చివరగా క్రిష్ దర్శకత్వంలో రూపొందిన కొండపొలంలో నటించింది. 2021లో రిలీజైన ఈ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో టాలీవుడ్‌కు టాటా చెప్పేసిన రకుల్ బాలీవుడ్‌లో సెటిలైంది. నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది.

రామాయణ ప్రమోషన్స్...

రకుల్ తెలుగులోకి మళ్లీ కమ్‌బ్యాక్ ఇవ్వడం కష్టమేనంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ రూమర్లపై రామాయణ ప్రమోషన్స్‌లో క్లారిటీ ఇచ్చింది. గ్యాప్ తాను ఇచ్చింది కాదని, అనుకోకుండా వచ్చిందని చెప్పింది.

కొన్ని కమిటయ్యాను...

"కొండపొలం తర్వాత తెలుగులో కొన్ని సినిమాలను కమిటయ్యాను. కానీ అదే టైమ్‌లో కొవిడ్ రావడంతో షూటింగ్‌లు ఆగిపోయాయి. దాంతో ముంబై వెళ్లిపోయా. బాలీవుడ్‌లో వరుసగా అవకాశాలు రావడంతో అక్కడే సినిమాలు చేసుకుంటూ వచ్చాను. ముంబైలో ఉన్నా మనసంతా టాలీవుడ్‌పైనే ఉంది. మంచి కథతో మళ్లీ తెలుగులోకి పునరాగమనం చేయాలని ఎదురుచూస్తున్నారు. ..అని రకుల్ చెప్పింది

సంక్రాంతి రేసులో శోభిత

వచ్చే ఏడాది సంక్రాంతి పోరు అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది. చిరంజీవి నటిస్తున్న కాకా, వెంకటేశ్, కళ్యాణ్ రామ్ ల ద్వయంలో రానున్న జనవరి 12 విడుదల , సంబరాల ఏటిగట్టు, మహాకాళి, జార్జ్ క్రిష్ సినిమాలు విడుదల కానున్నాయి. ఈ అగ్రహీరోలతో పోటీగా శోభిత ధూళిపాళ్ల నటించిన వెట్టువమ్ కూడా సంక్రాంతికి పోటీలో దిగనుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. సంక్రాంతికి థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. వెట్టువమ్‌లో యాక్షన్ ప్రధాన పాత్రలో శోభిత ధూళిపాళ కనిపించబోతుంది. ఈ సినిమా కోసం ప్రాచీన యుద్ద కళల్లో ట్రైనింగ్ తీసుకుంది శోభిత ధూళిపాళ. ఈ తమిళ మూవీలో అక్కినేని కోడలు నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో నటిస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు 75 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోన్న వెట్టువమ్ తమిళంతో పాటు తెలుగులో రిలీజ్ కాబోతుంది. ఈ పీరియాడికల్ మూవీకి జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు..





ఆస్కార్ బరిలో ప్రియాంక షార్ట్ ఫిల్మ్

మానవ శ్రమపై ఏఐ ప్రభావంతో వీ వర్ హియర్ పేరుతో ఓ షార్ట్‌ఫిల్మ్ రూపొందింది. ప్రణవ్ భాసిన్ దర్శకత్వం వహించిన ఈ షార్ట్ ఫిల్మ్ ఆస్కార్‌కు నామినేట్ అయ్యింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల కోసం లైవ్ యాక్షన్ షార్ట్ కేటగిరీలో ఎంపికైంది.ఈ ఆస్కార్ నామినేట్ షార్ట్‌ఫిల్మ్‌లో ప్రియాంక చోప్రా భాగమైంది. అయితే నటిగా కాదు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తోంది. ఈ షార్ట్ ఫిల్మ్ ఆస్కార్ ప్రమోషన్స్ బాధ్యతను ప్రియాంక చోప్రా చేపట్టబోతున్నది. ప్రణవ్ భాసిన్ తెరకెక్కించిన ఈ షార్ట్ ఫిల్మ్ ఇప్పటివరకు ఎనభైకిపైగా వివిధ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో స్క్రీనింగ్‌కు ఎంపికైంది. ఇరవైకిపైగా అవార్డులను దక్కించుకుంది.

ఆ రాత్రి ఏం జరిగిందంటే

ఇరుముడి సినిమాలో తమిళ నటి స్వాసిక నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో కనిపించింది. టీచర్ పాత్రతో ఆడియెన్స్‌ను భయపెట్టింది. ఇరుముడి విజయంతో స్వాసిక టాలీవుడ్‌లో బిజీగా మారిపోయింది. తెలుగు, తమిళంలోనే కాకుండా మలయాళంలో సినిమాలు చేస్తోంది. అయితే..స్వాసిక హీరోయిన్‌గా నటించిన మలయాళం మూవీ జెన్నిఫర్ థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీ మనోరమ మ్యాక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అల్తాఫ్ రహమాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో స్వాసిక తో పాటు బినుదేవ్, ఆంటోనీ వర్గీస్, వాణి విశ్వనాథ్ కీలక పాత్రల్లో నటించారు. సిజో జాన్ మ్యూజిక్ అందించారు. ఒక్క రాత్రిలో జరిగే కథతో దర్శకుడు అల్తాఫ్ ఈ సినిమాను రూపొందించారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.